సామాన్యుడి ఆయుధం

తెలంగాణ ప్రభ

శనివారం, జులై 06, 2024

డిజిటల్

2 లో..



# పానీపూరితో క్యాన్సర్ ముప్పు!

## గోల్ గప్ప శాంపిళ్లలో క్యాన్సర్ ఏజెంట్స్

### భద్రతా ప్రమాణాల్లో విఫలం.. కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం

'పానీ పూరి' ఈ స్ట్రీట్ ఫుడ్‌కి చాలా మంది ఫ్యాన్స్ ఉంటారు. పిల్లల నుంచి పెద్దల వరకు లాగించేస్తుంటారు. అయితే, ఈ పానీ పూరి అనేక వ్యాధులకు కారణమవుతోంది. వీటిని అమ్మేవారు సరైన నాణ్యతా ప్రమాణాలు పాటింకుండా విక్రయిస్తున్నారు. దీంతో డయేరియా, టైఫాయిడ్, జాండిస్ వంటి వ్యాధులకు గురవుతున్నారు. కర్ణాటకలో 250 నమూనాలు సేకరించగా. 40 భద్రతా ప్రమాణాలు విఫలమయ్యాయని తేలింది. దీంట్లో బ్రిలియంట్ బ్లూ, టార్ట్రాజైన్ వంటి రసాయనాలు కనుగొన్నారు. వీటిలో క్యాన్సర్ కలిగించే పదార్థాల గురించి ఆందోళనలు నెలకొన్నాయి.

ఇప్పటికే కర్ణాటకలో గోభీ మంచూరియన్ మరియు కబాబ్స్ వంటి ఇతర స్నాక్స్‌లలో ఇటువంటి అనేక ఏజెంట్ల వాడకంపై నిషేధం విధించారు. దీని తర్వాత ఆరోగ్య మంత్రిత్వ శాఖ పానీ పూరీలో క్యాన్సర్ కలరింగ్ ఏజెంట్ల వినియోగాన్ని పరిశీలిస్తోంది. ఇటీవల రాష్ట్ర ఆరోగ్య శాఖ ఇటీవల నిర్వహించిన సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా అనేక తినుబండారాల నుంచి సుమారు 250 పానీపూరీ నమూనాలను సేకరించారు. విచారణ తర్వాత, మొత్తం నమూనాలో 40 ఆహార భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని వెల్లడైంది.

బ్రిలియంట్ బ్లూ, టార్ట్రాజైన్, సన్‌సెట్ ఎల్లో వంటి క్యాన్సర్ కారక రసాయనాల ఉనికిని పరీక్షించారు. ఆహార పదార్థాల్లో ఉండే ఈ రసాయనాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీర అవయవాలకు దెబ్బతినే అవకాశం ఉంటుంది. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండూరావు హామీ ఇచ్చారు. దీనికి ముందు కాటన్ క్యాండీ, గోబీ, కబాబ్‌ల తయారీలో కృత్రియ రంగులో వాడకాన్ని కర్ణాటక నిషేధించింది.

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి 'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక' ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్: 99854 44342



## మాజీ స్పీకర్ కలిసిన జెడ్పీటీసీ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** నిజామాబాద్ జిల్లా బా న్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల జడ్పిటి సి శంకర్ పటేల్ ఆధ్వర్యంలో బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులోని మర్యాదపూర్వకం కలిసి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో మాజీ స ర్పంచులు ఎజాజ్ ఖాన్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, సీ నియర్ నాయకులు రమేష్ సెట్, చాగం కృష్ణారెడ్డి, పుట్ట శ్రీధర్ తదిత రులు ఉన్నారు.




## గుండె వ్యాధితో బాధపడుతున్న యువతకి ఆర్థిక సాయం

**తెలంగాణ ప్రభ, (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన మోతుకూరు నవ్య చాలా నిరుపేద కుటుంబానికి చెందిన యువతి నవ్యకు గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతు న్నది ఇట్టి విషయం తెలుసుకున్న కోరుట్ల కోటినవ దుర్గ మహిళా లయన్స్ క్లబ్ సభ్యులు రూ.11500/- చికిత్స కొరకై ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మహిళ క్లబ్ అధ్యక్షురాలు పోతని శ్రీలత, సెక్రెటరీ పోలాస గీత, జోన్ చైర్మన్ ఆడేపు కమల, కౌన్సిలర్ రుద్ర సుజాత, మాజీ అధ్యక్షు రాలు వనపర్తి రమ్య, వైస్ ప్రెసిడెంట్ కుందారపు ప్రేమలత పాల్గొన్నారు.



## కల్లూరులో ఫ్రైడే డ్రైడే

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలంలో ని కల్లూరు గ్రామంలో ఏఎన్ఎంలు శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని వారం రోజులకొ కసారి మార్చాలన్నారు. ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడద ని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. తద్వారా కలిగే అనర్థాలు, మలేరియా పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

# పానీపూరితో క్యాన్సర్ ముప్పు!

## పానీపూరిలో భయంకరమైన రసాయనాల గుర్తింపు




**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** పిల్లలు పెద్దలు ఎంతో ఇష్టపడి తినే పానీ పూరి లో భయంకరమైన రసాయనాలు ఉన్నట్లు ఇతర రాష్ట్రాలలో సంబంధిత అధికారులు నిర్వహిం చిన నివేదికలో వెల్లడైంది. చిన్న పిల్లలు పెద్దలు కలిసి బయటకు వెళ్లి ఆహారం తిందాం అనగానే రెస్టారెంట్లు బేకరీలు ఐస్ క్రీమ్ పార్లర్లో ఎలాంటి శుచి శుభ్రత ఉందా లేదా అనే కనీస విషయాలు పట్టించుకోకుండా ఇట్టి ఆహార పదార్థాలు ఏ రకంగా తయారు చేస్తున్నారు తెలుసుకోకుండా పిల్లల కోరిక మేరకు కల్తీ అనే భయంకరమైన రసా యనాలను సేవించి అనారోగ్య బారిన పడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు ఇష్టంగా తినడానికి భయంకర మైన కెమికల్స్ రంగుల రూపంలో వాటిలో కలిపి పిల్లలు నిత్యం ఇంట్లో ఆహార పదార్థాలు మాని బయట ఏమాత్రం శుచి శుభ్రంగా లేని పానీ పూరీ బండ్ల వద్ద బారులుతీరుతుంటారు. కొన్ని ఏళ్లుగా పిల్లలతో పాటు పెద్దలు కూడా పానీ పూరీ తెగ లాగించేస్తున్నారు. ఈ పానీ పూరీ ఎలా తయారు చేస్తారు ఇందులో ఏమేమి కలుపుతారు దీనిని తయారు చేసే విధానం ఎంత దారుణంగా ఉంటుందో ఎప్పుడైనా ఎవరైనా గమనిం చారా. పిల్లలు తినే ప్రతి ఆహార పదార్థం ఎంతగానో వారికి నచ్చేలా కలర్లతో తయారుచేసి వారికి నచ్చే విధమైన మసాలాలతో స్వీట్లతో తయారుచేసి వారు సొమ్ము చేసుకోవడానికి మాత్రమే పిల్లల ఆరోగ్యం, ప్రాణాలు ఏమాత్రం పట్టించుకోకుండా పట్టణాలలో అనేక భయంకరమైన రసాయనాలచే కల్తీ ఆహారాలు తయారుచేసి సొమ్ము చేసుకున్న పట్టించుకుని నాథుడే కరువయ్యారు. ఏవైనా పెద్ద సంఘటనలు జరిగిన ప్పుడు తూ.తూ. మంత్రంగా తనిఖీలు నిర్వహించి నామ మాత్రపు జరిమానాలు విధించడంతో, ఇలాంటి కల్తీ ఆహారం తయారు చేసే వారిలో ఎలాంటి మార్పు రాద న డ ంలో సందేహం లేదు. పట్టణాలలో అనేక రెస్టారెంట్లు ఐస్ క్రీమ్ పార్లర్లు బేకరీలు, చిన్న పిల్లల కోసం తయారు చేసే స్వీట్స్, కారపు తిను బండారాలు ఏ మాత్రం శుభ్రత శుచి లేకుండా ఏమాత్రం క్వాలిటీ లేకుండా మరిగిన నూనెలతో విషపు కలర్ రసాయనాలతో తయారుచేసి గ్రామాలలో పట్ట ణాలలో కిరాణా షాపులలో విక్రయిస్తుంటారు.

వీటిపై సంబంధిత అధికారులకు ఎలాంటి అవగా హన ఉండదు. ప్రత్యేక పట్టింపు అసలే ఉండదు. తద్వారా నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లలో చిన్నచిన్న దుకాణాలలో ఇలాంటి చిరు పదార్థాలు తయారుచేసి నిత్యం వేలల్లో దండుకుంటూ చిన్నారుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. జిల్లా ఫుడ్ అండ్ సేఫ్టీ అధి కారులు పూర్తి స్థాయి లో దృష్టి సారించకపోవడం, తద్వారా చిన్నారులకు సరియైన పోషణ ఆహారం దొరక్క పోగా కల్తీ ఆహారం తో వారి బంగారు బాల్యం అసంపూర్తిగా అనారోగ్యంగా తయారై అనేక రకాల రుగ్మతలకు గురై హాస్పిటల్స్ లలో లక్షలు వెచ్చిస్తున్న గాని వారి ఆరోగ్యం పూర్తిస్థాయిలో సహక రించదని వైద్యులు సూచిస్తున్నారు.

ఇలాంటి చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించిన పెద్దలకు సంబంధించిన బేకరీలు, రెస్టారెంట్లు, ఐస్



క్రీమ్ పార్లర్,లో పానీపూరి బండిల పై ప్రభుత్వం నాయకులు జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి, ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఎలాంటి వాటిని కొనసాగించాలి, ఎలాంటి వాటిని మూసివేయాలి అనే పూర్తి ప్రణాళిక రూపొందించి ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇతర రాష్ట్రాలలో పానీపూరి బండ్లపై ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయగా భయంకరమైన నిజాలు వెల్లడైన విషయం తెలిసిందే. మన రాష్ట్రాల్లో కూడా అలాంటి రసాయ నిక పదార్థాలు ఉండే అవకాశాలు మెండుగా కనిపిస్తు న్నాయి. ఇప్పటికైనా నిరంతరం పట్టణాల్లో, జిల్లాలో, రాష్ట్రంలో అన్ని గ్రామాల పట్టణాలతో పాటు చిన్న పిల్లలు తినే అనేక ఆహార పదార్థాలు కల్తీ కి గురవుతు న్నాయా లేదా వీటిని తయారు చేయడంలో ఎలాంటి శ్రద్ధ చూపిస్తున్నారు వీటికి అధికారికంగా గుర్తింపు ఉందా అనే అంశాలను పరిశీలించి పిల్లల ఉజ్వల బంగారు భవిష్యత్తుకు తోడ్పాటు అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు, మేధావులు స్పష్టం చేస్తున్నారు.

# మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ [వర్కింగ్ జర్నలిస్ట్] కార్యవర్గం ఎన్నిక

తెలంగాణ ప్రభ (కోరుట్ల) : మెట్ పల్లి ప్రెస్ క్లబ్ (వర్కింగ్ జర్నలిస్ట్) కార్యవర్గ సమావేశం స్థానిక ఆర్బీ రెస్టారెంట్‌లోని సమావేశ హాల్ లో సీనియర్ పాత్రికే యులు సౌడాల కమలాకర్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుల సమావేశం శుక్రవారం ఏర్పా టుచేశారు. ఈ సమావేశానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ కో -ఆర్డినేషన్ చెర్మన్‌గా సౌడాల కమలాకర్, న్యాయ సలహాదారుగా అలాల శంకర్ ను ఎన్నుకున్నారు. సౌడాల కమలాకర్ కో - ఆర్డినేషన్ కమిటీ చెర్మన్, అలాల శంకర్ (నమస్తే తెలంగాణ) న్యాయ సలహా దారులు, కోరుకంటి విజయ్ కుమార్ (ఎన్టీవీ రిపోర్టర్ ) సహా కో - ఆర్డినేటర్, మన్నెని వేణురావు(ఆంధ్రజ్యోతి) సహా కో - ఆర్డినేటర్, ఏనుగందుల గోపీ గౌడ్( టీ న్యూస్ ) ముఖ్య సలహదారులు, మహమ్మద్ షౌకత్ (వెలుగు) ముఖ్యసలహదా రులు, ముదాం శ్రీనివాస్(జడ్ తెలుగు)కోశాధికారి, అనుపురం సతీష్ (బిగ్ టీవీ) ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. అనంతరం కో ఆర్డినేషన్ చైర్మన్ సౌడాల కమలాకర్ ని సీనియర్ పాత్రకేయులు అలాల శంకర్, క్లబ్ సభ్యులు సన్మానిం చారు. ఈ సందర్భంగా సౌడాల కమలాకర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ఈ ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేశామని, ఈ ప్రెస్ క్లబ్ లో ఉన్న సభ్యులు కేవలం వర్కింగ్ జర్నలిస్ట్ లు మాత్రమే ఉంటారని ఆయన తెలిపారు. ఈ ప్రెస్ క్లబ్ ముఖ్య ఉద్దేశం సొంత ప్రయోజనాలకు కాకుండా సమాజంలో జరిగే అవినితి పై నిజాలను నిర్భయంగా బయట పెట్టె ప్రతి ఒక్క విలేకరికి అండగా ఉంటుందని తెలిపారు.






# విద్యుత్ బిల్లులపై క్యూఆర్ కోడ్

తెలంగాణ, హైదరాబాద్ : దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ జారీ చేసే విద్యుత్ బిల్లులపై క్యూర్ కోడ్ ను ముద్రించనున్నారు. తమ మొబైల్ ఫోన్ ద్వారా ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి వినియోగదారులు తమ బిల్లులు చెల్లించవచ్చు. ఈ క్యూఆర్ కోడ్ తో కూడిన బిల్లులు వచ్చే నెల నుండి వినియోగదారులకు అందుబాటులోకి రానున్నాయి. ఆర్బీఐ కొత్త నిబంధనల వల్ల కొన్ని థర్డ్ పార్టీ యాప్స్ లో నేరుగా బిల్లులు చెల్లించే సదుపాయం లేకున్నను, ప్రస్తుతానికి బిల్లు వసూళ్లపై ప్రభావం పడలేదు. శుక్రవారం ఉదయం పది గంటల వరకు దాదాపు 1.20 లక్షల వినియోగదారులు బిల్లులు చెల్లించారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సంస్థ వెబ్ సైట్ , మొబైల్ యాప్ నుంచి బిల్లు డెస్క్, పీజీఐ, పేటీఎం - పీజీ, టీఏ వాల్లెట్ , టీజీ-ఏపీ ఆన్ లైన్, మీసేవ, టీ- వాల్లేట్, బిల్ డెస్క్ (ఎన్ ఏ సిహెచ్) ద్వారా బిల్లును చెల్లించవచ్చు. వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన చర్యల్లో భాగంగా బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

## 34 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థికసాయం

### ఒక్కో కుటుంబానికి రూ. లక్ష సాయం

### మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** తెలంగాణ మీడియా అకాడమీ చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి ఇటీవల మరణించిన 34 జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం మీడియా అకాడమీ అందిస్తుందని అకాడమీ చైర్మన్ కె .శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గత ఆరు నెలల వ్యవధిలోని ఈ జర్నలిస్టులు చనిపోయారని ఆయన పేర్కొన్నారు . వీరి కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం తో పాటు చనిపోయిన జర్నలిస్టుల భార్యలకు నెలకు 3000 రూపాయలు పెన్షన్ అకాడమీ ఇస్తుందని, ఇది ఐదు సంవత్సరాల పాటు అందజేస్తామని అన్నారు. పెన్షన్ తో పాటు వారి పిల్లలకు ఎల్ కేజీ నుండి పదవ తరగతి వరకు చదువుకోవడానికి నెలకు 1000 రూపాయల అందజేస్తామన్నారు. ప్రాణాంతకర వ్యాధులతో బాధపడుతూ ప్రమాదానికి గురైన జర్నలిస్టులకు 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తామని కె. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పరిశీలించిన దరఖాస్తులలో క్యాన్సర్ తో బాధపడుతున్న జర్నలిస్ట్ గురు ప్రసాద్ ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్న బండి నారాయణకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు మంజూరు చేస్తూ కమిటీ నిర్ణయం తీసుకుంది. వీరితోపాటు మరో ఇద్దరూ జర్నలిస్టులకు 50 వేల రూపాయలు మంజూరు చేశారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రెటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు, మేనేజర్ పిసి వెంకటేశం, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

### బొగ్గు గనులను సింగరేణికి కేటాయించకుండా చేస్తే ఊరుకునేదే లేదు

### సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** తెలంగాణలో ఉన్న బొగ్గు గనులను కేటాయించకుండా వేలం ద్వారా ప్రవేట్ పరం చేసే కుట్రలో భాగంగా నిరసిస్తూ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చాకలి ఐలమ్మ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి బిజెపి పార్టీ రాగానే టోల్ ప్లాజా ధరలు పెంచి ప్రజలను ఇబ్బంది గురి చేయడమే కాకుండా బొగ్గు గనులను ప్రైవేటు వారికి దగ్గర వేలం వేయడం సింగరేణి దక్కకుండా చేయడం అన్యాయమని అన్నారు. సింగరేణి బొగ్గు గనులు రాకపోతే రాబోయే పది సంవత్సరాలలో సింగరేణి కనుమరుగయ్య ప్రమాదం ఉందని అలా జరిగితే బొగ్గు గనులు ప్రైవేటుపరమై విద్యుత్ పై భారం పడుతుందని అలాంటప్పుడు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు వస్తాయని అలాంటి నిర్ణయాలు ఏమన్నా ఉంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విధంగానే కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజా తిరుగుబాటు తప్పదని కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ప్రజలందరికీ న్యాయం జరిగేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్, ఏఐటీయూసీ అధ్యక్షులు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు రాములు, సిపిఐ నాయకులు సహదేవ్, ఇమామ్, బాబు, నరసింహారెడ్డి, రవి, వెంకటేష్, సామేలు, ఆశయ, యాదగిరి, యాకయ్య, లక్ష్మణ్, యాగంటి, తదితరులు పాల్గొన్నారు.





## ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

### సీపీఎం జిల్లా కమిటీ డిమాండ్

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల ఆర్డీవోకు సీపీఎం జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జమ్మి గద్దె వద్ద గుడిసే వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇచ్చి, పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ కోరుట్ల పట్టణం సంగెం రోడ్డు జమ్మిగడ్డ వద్ద గల సర్వేనెంబర్ 923 లోని 52 ఎకరాల ప్రభుత్వ భూమిలో గుడిసె వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇచ్చి పట్టా ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా రూ/-10 లక్షలు ఆర్థిక సాయం అందించాలని, 2024 ఫిబ్రవరి 16వ తేదీ తెల్లారి జామున 3గంటలకు పూలే అంబేద్కర్ నగర్ లో పోలీసులు, రెవిన్యూ సిబ్బంది పేదలు వేసుకున్న గుడిసెలు పక్కా గృహాలను దౌర్జన్యంగా బుల్డోజర్లు, ట్రాక్టర్లు, ఒక ప్రోక్లైనర్లతో కూల్చి వేసిన దానిలో జరిగిన నష్టపరిహారాన్ని పేదలకు అందించాలని, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల ఆర్డీవో ఆనంద్ కుమార్ కు సిపిఎం జిల్లా కన్వీనర్ తిరుపతి నాయక్ నాయకత్వంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో పోరాట కమిటీ కన్వీనర్ రజియా సుల్తానా, నాయకులు కుంచెం శంకర్, కడకుంట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధులపై అవగాహన

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధిలోని ఏక్లాస్ పూర్ గ్రామ పంచాయతీలో ఉన్న గుమ్మడి అనాధ ఆశ్రమంలోని విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై ఆరోగ్య సూపర్వైజర్ జ్యోతి అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ... వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై వచ్చే రోగాలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. వర్షాకాలం రావడంతో ఆశ్రమంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆశ్రమంలో నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. నిరు నిలువ ఉన్నచో దోమలు అధికంగా వ్యాప్తి చెంది రోగాల బారిన పడే అవకాశం ఉంటుందన్నారు. వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. విద్యార్థులు అన్నం తినేముందు, మలవిసర్జన చేసిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని తెలిపారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మధు, సత్యం, ఆరోగ్య సిబ్బంది లలిత విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# కుబేరలో రశ్మిక పాత్ర కీలకం

ధనుష్, నాగార్జున కలిసి నటించిన శేఖర్ కమ్ముల కుబేరలో రష్మిక మందన్న ప్రధాన పాత్ర పోషిస్తున్నది. ధనుష్, నాగార్జునల ఫస్ట్ లుక్, ఇంట్రడక్షన్ వీడియోలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మేకర్స్  తాజాగా రష్మిక ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. పోస్టర్‌లో ఆమె సస్పెన్స్‌గా కనిపిస్తోంది. అడవిలో కరెన్సీ నోట్లతో కూడిన పెద్ద బ్రీఫ్‌కేస్‌ని తీసుకొస్తూ కనిపిస్తున్నది. రష్మిక గ్లింప్స్ చూస్తే ఆమె పాత్రపట్ల మరింత ఆసక్తిని పెంచుతున్నది. దర్శకుడు శేఖర్ కమ్ముల మరో ఆసక్తికరమైన అంశంతో వస్తున్నట్లుగా స్పష్టమవుతున్నది. ఆయన సినిమాల్లో ప్రతి పాత్రకు ఏదో ఒక ప్రత్యేకతనైతే ఉంటుంది. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించనున్నారు.




